ఆర్‌బిఐ/2006-07/217

డిజిబిఎ.సిడిడి. నెం.హెచ్ -**10024**/15-15-001/2006-07

జనరల్ మేనేజర్,

ప్రభుత్వ గణాంక విభాగం (అక్కౌంట్స్ డిపార్ట్‌మెంట్) ప్రధాన కార్యాలయం,

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్/అలహాబాద్ బ్యాంక్/బ్యాంక్ ఆఫ్ బరోడా/బ్యాంక్ ఆఫ్ ఇండియా/బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర/కెనరా బ్యాంక్/సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/కార్పొరేషన్ బ్యాంక్/దేనా బ్యాంక్/ఇండియన్ బ్యాంకు/ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ /పంజాబ్ నేషనల్ బ్యాంక్/సిండికేట్ బ్యాంక్ /యుకోబ్యాంక్ /యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/విజయా బ్యాంక్/ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

ఆర్యా,

## సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం-2004 ప్రకారం ఎన్.ఆర్.ఐ లను, పి.ఐ.ఒలను నామినీలుగా ప్రతిపాదించే విషంయలో-వివరణ

నిర్దేశంలోని మా సర్క్యులర్ ఆర్‌బిఐ/2005-06/431 నిర్దేశం-సంఖ్య డిజిబిఎ. సిడిడి. సంఖ్య హెచ్-20692/15.15.001 తేది. జూన్ 28, 2006 వయోవృద్ధుల పొదుపు పథకం-2004 లో పి.ఐ.ఒ కార్డును కలిగి ఉన్న వారిని పెట్టుబడులు పెట్టడానికి, నామ నియుక్తులుగా అనుమతించడానికి సంబంధించి అర్హులుగా నిర్ధారించే విషయంలో కొన్ని ప్రత్యేకమైన వివరణలను ముందుకు తీసు వచ్చింది.

2. భారత ప్రభుత్వ లేఖ నెం. ఎఫ్. 15/8/2005/ఎన్.ఎస్.II/ విబెల్ -II తేది. డిసెంబర్ 14, 2006 ఆర్థిక వ్యవహారాల శాఖ, బడ్జెట్ విభాగం నుండి అందుకున్న లేఖలో స్థానికేతరులైన భారతీయులు (ఎన్.ఆర్.ఐలు) మరియు ద్వంద్వ పౌరసత్వం కలిగిఉన్న వ్యక్తులు (భారత మరియు ఇతర) ఈ పథకం ప్రకారం నామనియుక్తులుగా (నామినీలుగా) ఉండవచ్చును. అయితే, డిపాజిటర్ మరణించిన సందర్భంలో, వారు ఖాతాను కొనసాగించటానికి గానీ, ఖాతాలోని నగదును వారు తీసుకువెళ్లె (రిపాట్రియెషన్) అవకాశం కల్పించడం గానీ వీలుపడదు.

3. ఈ ప్రకటన పత్రంలోని అంశాలు మీ బ్యాంకు యొక్క అధికృత శాఖలన్నిటికీ, సమాచారం మరియు అమలు నిమిత్తం తెలియపరచవలసిఉంటుంది.

4. దయచేసి అందినట్లు తెలపండి.

మీ విశ్వాస పాత్రుడు

(బాలు కె.)

డిప్యూటీ జనరల్ మేనేజర్